ఆంధ్రప్రభ

# మార్కెట్లో 'స్మార్ట్ సంచయ్'



**హైదరాబాద్:** కస్టమర్ల అవసరాలకు తగ్గ రీతిలో కొత్త బీమా పథకాలను ప్రవేశపెడుతున్న కెనరా హెచ్ఎస్బీసీ ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తాజాగా "స్మార్ట్ సంచయ్' ప్లాన్ను ప్రవేశపెట్టింది. సంప్రదాయ గ్రూప్ ప్రొటక్షన్ కమ్ సేవింగ్స్ ప్రోడక్ట్ ఇదని సంస్థ మార్కెటింగ్ అండ్ ప్రోడక్ట్స్ డైరెక్టర్ మారియో పెరెజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కెనరా బ్యాంక్తో పాటు, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ప్రగతి గ్రామీణ బ్యాంక్, శ్రేయాస్ గ్రామీణ బ్యాంక్, సౌత్ మలబార్ గ్రామీణ బ్యాంక్లలో కూడా ప్లాన్ విక్రయాలు జరుగుతాయని ఆయన వివరించారు. బ్యాంక్ డిస్ట్రిబ్యూషన్ విధానానికి అనుగుణంగా ఆయా డిపాజిట్ అకౌంట్ హోల్డర్లకు అనుకూలంగా స్మార్ట్ సంచయ్ ప్లాన్ను రూపుదిద్దామని, జీవిత బీమాతో పాటు ప్రమాద సురక్షితను ఫిక్స్డ్ రిటర్న్స్తో అందిస్తుందని, ప్రీమియం మొత్తం నేరుగా ఖాతాదారుడి అకౌంట్ నుంచి తగ్గించబడుతుందని తెలిపారు. కనీసం 6,000 రూపాయల వార్షిక ప్రీమియంతో ప్లాన్ పొందవచ్చని వివరించారు.

Canara HSBC
Life Insurance
with Oriental Bank of Commerce